వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 17 ఆగస్టు 2023

## ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా దళితులకు 8 వేల కోట్లు



పుల్లంపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త

ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఈ సంవత్సరానికి 8 వేల కోట్ల రూపాయలు ఎస్‌సి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరిందని ఎస్‌సి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు అన్నారు. శనివారం పుల్లంపేట మండలం కుమారునిపల్లె దళితవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో 15 రకాల పెన్షన్‌లు, 12 రకాల నవరత్నాల సంక్షేమ పథకాల కోసం రూ. 8 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు సంక్షేమ ఫలాలను అందించడం వల్ల ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని అన్నారు. ఎస్‌సి కార్పొరేషన్ అంటే కేవలం రుణాలే కాదని, తమ కార్పొరేషన్ ద్వారా వృద్ధాప్య, అమ్మఒడి, విద్యాకానుక, వితంతు, రైతుభరోసా, ఎస్‌సి రైతులకు ఉచిత విత్తనాల పంపిణీ, జగనన్న కాలని, జగనన్న విద్యాదీవెన లాంటి పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ఇలా ఏదైనా పథకం ఎస్‌సిలకు తమ కార్పొరేషన్ ద్వారా నేరుగా వారి వారి ఖాతాల్లో జమ అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మడగలం శ్రీనివాసులును ఆ గ్రామంలో అంబేద్కర్ యూత్ రాజేష్, ఎల్లయ్య, సుబ్రమణ్యంకుమారునిపల్లె దళితవాడ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్తః

పీలేరులో ఈనెల 26న జరగనున్న జాబ్‌మేళాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంటు వారి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాలను పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వయో పరిమితి 18- 28 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. పదవ తరగతి పాసై బీటెక్ వరకు ఉన్న వారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డి, జీవి.రాకేష్‌రెడ్డి, సర్పంచి హబీబ్‌బాషా, హుమయూన్, రమేష్‌రెడ్డి, దండు జగన్‌మోహన్‌రెడ్డి, షఫీ, ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, ఎంఈఓ లేకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# నకిలీ వేలిముద్రలతో రూ.6కోట్లు కాజేసిన ఐదుగురు ముఠా అరెస్ట్

- ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసిన కడప సైబర్ క్రైం పోలీసులు
- రూ.5 కోట్లు బాధితుల అకౌంట్‌కు పంపించిన వైనం
- కడప జిల్లాలో 80 మంది.. రాష్ట్రవ్యాప్తంగా 416 మంది బాధితులు
- నిందితుల నుంచి నకిలీ వేలిముద్రలు స్కాన్ చేసే సామగ్రి, కారు స్వాధీనం
- బాధితులు ఎవరైనా ఉంటే ఫిర్యాదు చేయొచ్చు - విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్








కడప క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

నకిలీ వేలిముద్రలు, ఆధార్‌కార్డులు సృష్టించి ప్రజల బ్యాంకు ఖాతాల నుంచి రూ.6కోట్లు కాజేసిన ఐదుగురు అంతర్‌రాష్ట్ర ముఠా సభ్యులను వైఎస్ఆర్ జిల్లా పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి 80 మంది బాధితులకు సం బంధించి రూ.5కోట్లు రికవరీ చేయడంతో పాటు బాధితుల బ్యాంకు ఖాతాలకు పంపించామన్నారు. అంతేకాకుండా నిందితుల నుంచి నకి లీ వేలిముద్రలు, ఆధార్‌కార్డులు తయారు చేసే స్కాన్ పరికరాలతో పా టు ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. స్థానిక పెన్నార్ కాన్ఫరెన్సు హాలులో ఎస్పీ ఈ వివరాలు వెల్లడించారు. ఈ నేరానికి సంబంధించి ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన ఎస్.వెంక టేష్, గుంటూరు శ్రీనివాసపేటకు చెందిన ఎం.అజయ్, గంటా కల్యా ణ్, గుంటూరు జిల్లా మినుకొండ టౌన్‌కు చెందిన షేక్ జానీ, పసుపు లేటి గోపీ అనే ఐదుగురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎన్‌సీ ఆర్పీ పోర్టల్‌లో సుమారు 416 మంది బాధితులు తమ బ్యాంకు ఖాతాలకు చెందిన నగదు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయడం జరి గిందన్నారు. తన ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో కడప డీఎస్పీ షరీఫ్ సైబర్ క్రైం ఇన్‌ఛార్జి డీఎస్పీ బాల స్వామిరెడ్డి, వారి సిబ్బంది రాబ డిన సమాచారం మేరకు వెంకటేష్, మల్లా అజయ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరానికి పాల్పడిన విధానాన్ని వివరించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో కడప జిల్లాలో కూ డా తమ అకౌంట్‌కు సంబంధించి డబ్బు తమకు తెలియకుండా అకౌంట్‌నుంచి బదిలీ అయినట్లు ఫిర్యాదులు అందాయన్నారు. రామాంజనేయపురానికి చెందిన శంకరయ్య అనే వ్యక్తి తన ఖాతా నుంచి రూ.5500 గత ఏడాది డిసెంబరులో పోగొట్టుకున్నట్లు తమ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ ఫిర్యాదును ఆధారంగా చేసుకొని విచారణ చేపట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సైబర్ నేరగాళ్లు ఐదు ప్రముఖ బ్యాంకుల నుంచి 12 ఖాతాల నుంచి దాదాపు రూ.6కోట్లు కాజేసినట్లు పోలీసుల విచారణలో తే లిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 416 ఫిర్యాదులందగా కడప జిల్లాలో 80 మంది సైబర్ క్రైంలో ఫిర్యాదు ఏయడం జరిగిందన్నారు. నిందితులు ఓ యంత్రం ద్వారా నకిలీ వేలిముద్రలు తయారు చేసి మోసం చేస్తునట్లు గుర్తించామన్నారు. నిందితులు కాజేసిన రూ.6 కోట్ల బ్యాంకు లావాదేవీల వివరాలను ఈడీ, ఐటీ సంస్థలకు అందజే యడం జరిగిందన్నారు. ఎవరైనా ప్రజలు తమ బ్యాంకు ఖాతా నుం చి నగదు మాయమైనట్లు తెలిస్తే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందించి విచారణ చేపడటామన్నారు. అలాగే బాధి తులు తమ బ్యాంకు ఖాతాను ఫ్రీజ్ చేసుకోవాలన్నారు. తమ ఆధా ర్‌కార్డులు ఉడా.జీవోవీ వెబ్ సైట్‌లో తమకు వచ్చిన ఓటీపీ ద్వారా వివరాలు భద్రపరు చుకోవాలన్నారు. నిందనితులను అరెస్టు చేయ డంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందిచారు.

# తపాలా శాఖలో కొలువుల జాతర

### దేశవ్యాప్తంగా 30,041 ఖాళీలు - ఆంధ్రప్రదేశ్‌లో 1,058 ఖాళీలు

రాయచోటి, ఆగస్టు 16, ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా తపాల శాఖలో 30041 గ్రామీణ డాక్ సేవక్ నియామక ప్రకటన వెలువడింది ఆంధ్రప్రదేశ్ లో 1058 ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు నియామక పరీక్ష ఏది రాయనవసరం లేకుండా పదో తరగతి మార్కుల ప్రతిభతోనే ప్రభుత్వ ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంది ఇందులో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ హెూదాలతో విధులు నిర్వర్తించవచ్చు వీరికి సుమారు 15వేల నుంచి 20వేల వరకు వేతనం వచ్చే అవకాశం ఉంది. ఈ పోస్టుల్లో చేరిన వారికి మూల వేతనముతో పాటు కరువు భత్యంను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చెల్లిస్తారు. ప్రస్తుతం కేంద్రంలో 42 శాతం డీఏ అమల్లో ఉంది దీని ప్రకారం బ్రాంచ్ పోస్ట్మాస్టర్ కు 12000 మూలవేతనముతో పాటు 42 శాతం అంటే 5040 రూపాయలు డీఏ వర్తిస్తుంది అంటే మొదటి నెల నుంచి వీరు 17040 రూపాయలు జీతం తీసుకొనవచ్చు అలాగే ఇతర ప్రోత్సాహకాలు ఉంటాయి. ప్రతి ఆరు నెలలకు ఒక డీఏ సంవత్సరానికి ఇంక్రిమెంట్ వేతనంలో కలుస్తుంది అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్మాస్టర్ పదివేల మూల వేతనంతో పాటు 4200 డీఏ అందుతుంది వీరు విధుల్లో చేరిన మొదటి నెల నుంచి 14200 రూపాయలు జీతం తీసుకొన వచ్చు. అలాగే ఇండియన్ పోస్టల్ పేమెంట్స్ బ్యాంకు కు సంబంధించిన సేవలకు ప్రత్యేకంగా ఇన్సెంటివ్ రూపంలో ప్రోత్సాహాలు ఉంటాయి. స్వల్ప మొత్తంలో హెచ్ఆర్ఏ కూడా ఉంటుంది వీరు రోజువారి విధులు నిర్వర్తించడానికి ఆర్ఐసిటి మిషన్ స్మార్ట్ ఫోన్ లాంటివి పోస్టల్ శాఖ అందజేస్తుంది సంబంధిత కార్యాలయానికి అందుబాటులో నివాసం ఉండాలి. సైకిల్ తొక్కడం రావాలి ఈ ఉద్యోగాల్లో చేరిన వారు రోజుకు 4 గంటలు కొందరు ఐదు గంటలు పని చేయాల్సి ఉంటుంది.

**బ్రాంచ్ పోస్టు మాస్టర్..**

బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పోస్టల్ విధులతో పాటు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ వ్యవహారాలు చూసుకోవాలి రికార్డుల నిర్వహణ ఆన్‌లైన్ లావాదేవీలు రోజువారి కార్యకలాపాలు సజావుగా ఉండేలా ఉత్తరాల పంపిణీ జరిగేలా పర్యవేక్షించాలి ముఖ్యంగా పోస్టల్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్న మొత్తాల పొదుపులను చేయించాలి.

**అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్..**

వీరు స్టాంపులు ఉత్తరాల పంపిణీ ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంకుకు సంబంధించిన డిపాజిట్లు పేమెంట్లు పోస్టల్ కు సంబంధించిన ఇతర వ్యవహారాలు చూడాలి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సూచించిన విధులు నిర్వర్తించాలి తపాలా పథకాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి ఈ ఉద్యోగాలకు 10వ తరగతిలో సాధించిన మార్కుల మెరిట్‌తో నియమిస్తారు రిజర్వేషన్లు యధావిధిగా ఉంటాయి ఎంపికైన వారికి సమాచారం ఎస్ఎంఎస్ ద్వారా మరియు పోస్ట్ ద్వారా తెలియజేస్తారు

**అర్హతలు..**

పదో తరగతి ఉత్తీర్ణత ఇందులో గణితం ఇంగ్లీష్ స్థానిక భాష ఉండడం తప్పనిసరి ఈ ఉద్యోగాలకు ఆగస్టు 23 ,2023 నాటికి 18 సంవత్సరాలు నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలి ఎస్సీ ఎస్టీలకు ఐదేళ్లు ఓబీసీలకు మూడేళ్లు దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపు వర్తిస్తుంది మహిళలు దివ్యాంగులు ట్రాంజెండర్లు ఎస్సీ ఎస్టీలకు ఎలాంటి ఫీజు చెల్లించిన అవసరం లేదు మిగిలిన వారంతా 100 రూపాయలు చెల్లించాలి దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 23వ తేదీ చివరి తేదీన తపాలా శాఖ ప్రకటించిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు

## పులపత్తూరులో ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

### కలెక్టర్ గిరీషా పిఎస్

రాజంపేట అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త

అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే నెలలో రానున్నారని, వరద బాధిత గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. బుధవారం పులపత్తూరు గ్రామంలో పర్యటించారు. ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. హౌసింగ్, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో చర్చించారు. ప్రధానంగా ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇళ్లను పరిశీలించారు. అర్ధదుగు స్లాబు పెంచాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో జాప్యం సహించేది లేదని స్పష్టం చేశారు. ఇళ్లు నిర్మించుకుంటున్నవారికి త్వరగా బిల్లులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లకు వాటర్ కనెక్షన్‌లపై కలెక్టర్ గ్రామస్థులనే అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల పైపులు లీకేజీ అవుతున్నాయని గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తాత్కాలిక పనులు చేయకుండా నాణ్యతతో శాశ్వత ప్రాతిపదికన పనులు చేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్‌కు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి, గృహనిర్మాణశాఖ పిడి శివయ్య, తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, ఎంపిడిఓ రాజకుమారి, హౌసింగ్ డిఇ మురళి, స్థానిక సర్పంచ్ జగన్ తదితరులు పాల్గొన్నారు.



పులపత్తూరులో సీరియస్‌గా వార్నింగ్ ఇస్తున్న కలెక్టర్

# 100 ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జా

### నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకి యత్నం - వంకను సైతం చదును చేసిన వైనం

### జెసిబిని సీజ్ చేసిన అధికారులు

బద్వేలు, ఆగస్టు 16 ప్రభాతవార్త :

బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలంలో వంద ఎకరాలు ప్రభుత్వ భూమిని భూకబ్జా చేసేందుకు ప్రయత్నించారు. నియోజకవర్గంలోనే ఇంత పెద్ద భూకబ్జా ఎక్కడ జరగలేదు. అట్లూరు మండలం నల్లాయపల్లె పొలం సర్వేనెంబర్ 97,100,113,114,115. 116,117లో జెసిబితో శరవేగంగా కబ్జాకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ భూమిని చదును చేసి పట్టపగలు కబ్జాకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారంటే దీని వెనక అధికారుల హస్తం కూడా ఉందని పలువురు చెప్తున్నారు. గతంలో తాసిల్దార్‌గా పనిచేసిన ఇంద్రాణి ఈ ప్రభుత్వ భూమిని అడ్డుకోవడంతో ఆక్రమణదారులు భూమి జోలికి వెళ్లలేదు. ఈమధ్య కాలంలో నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు యత్నించడం జరిగింది. జెసిబితో చదును చేసి వంకను సైతం వదలకుండా కబ్జాకు పాల్పడ్డారు. ఇదంతా రెవిన్యూ అధికారుల కనుసైగలేని జరిగిందని అక్కడి కొంత మంది నాయకులు చెప్పుకొస్తున్నారు. 100 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా గురిచేస్తుంటే రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. ప్రభుత్వ రికార్డులో ఆ సర్వే నెంబర్లు ఏ డబ్ల్యు ల్యాండ్ గా కనపడుతున్న కబ్జా మాత్రం యధాతధంగా సాగుతుంది. నియోజకవర్గంలో కబ్జాలు రోజురోజుకి పెరిగిపోతున్న అధికారులు చూసీచూనట్లు వ్యవహరించడం వల్ల ఇష్టానుసారంగా కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలపై కన్నేశారు. ఉదయం నుంచి కబ్జాపై విస్తృతంగా ప్రచారం జరగడంతో రెవెన్యూ అధికారులు జెసిబి ని ట్రాక్టర్ను సీజ్ చేశారు. కానీ ఆ జెసిబిని విడిపించేందుకు కూడా కొంతమంది ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. 100 ఎకరాల ప్రభుత్వ భూమినీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా నామ నామమాత్రంగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.



ప్రభుత్వ భూమిని చదును చేసిన కబ్జా దారులు, జెసిబిని స్వాధీనం చేసుకున్న అధికారులు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్తః

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వేణుమహల్ వెనుక వీధి, సీఎస్ఎన్ థియేటర్, మల్లెల గ్రౌండ్ , ఎస్వీ డీలక్స తదితర ప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో అభివద్ధి సంక్షేమ పథకాలు లబ్ధిపొందిన వారి వివరాలను చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలుచేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర అభివద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ప్రజలు కూడా వీటిని తిప్పికొట్టాలన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. మరోసారి రాష్ట్రానికి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఏటి. రత్నశేఖర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ ఎన్‌వి.చలపతి, సర్పంచి హబీబ్‌బాషా,ఎంపీ పీఆర్‌వో ఉదయ్, ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ మహిత, విద్యార్థి సంఘ నాయకులు చక్రధర్, రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు కాలనీ చిన్న, వైకాపా నాయకులు రాజగోపాల్ రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వికలాంగునితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## పట్టపగలే భారీ చోరీ

### 20 తులాల బంగారం, 3 లక్షలు నగదు అపహరణ

### సంఘటన స్థలాని పరిశీలించిన డిఎస్పీ



దర్యాప్తు చేస్తున్న క్యూస్ టీం

గాలివీడు, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మండలంలోని గోరాన్ చెరువు గ్రామం వడిసలవంక పల్లెలోని గుర్రం బ్రహ్మానంద రెడ్డి ఇంటిలో భారీ చోరీ జరిగినట్లు సి ఐ వర ప్రసాద్ తెలిపారు. బుధవారం బ్రహ్మానంద రెడ్డి తన కూతురు పెళ్లికోసం బీరువాలో దాచిన 20 తులాల బంగారం, రూ.3 లక్షలు నగదు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం 10 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని దుండగులు తలుపుకున్న తాళం బద్దలుకొట్టి అపహరించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం సమాచారం అందుకున్న రాయచోటి డిఎస్పీ మహబూబ్ బాషా సంఘటన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆమేరకు డాగ్ స్క్వాడ్ ఇంటి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించగా,ఫింగర్ ప్రింట్ టీమ్ వేలిముద్రలను సేకరించారు.బాధిత కుటుంబ సంభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకటశివకుమార్ తెలిపారు.వారం రోజుల్లో వివాహం జరగాల్సి ఉండగా ఈ చోరీతో కుటుంబ సభ్యుల్లో నిర్వేదం చోటుచేసుకుంది.

## రాజోలికి చేరిన కృష్ణా జలాలు

దువ్వూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

కడప జిల్లాకు ప్రధాన నీటి వనరు అయిన కేసీ కాలువకు నీరు విడుదల చేయాలంటే ముందుగా కుందూ నదిలోని రాజోలి వద్దకు నీరు రావాల్సి ఉంది. అందులో భాగంగా మంగళవారం రాజోలి వద్దకు కుందూ నదిలో నీటి ప్రవాహం మొదలైంది. ఇటీవల శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని విడుదల చేశారు. ఆ నీరు బనకచెర్ల ఎస్.కె.ప్యానెల్ ద్వారా నిప్పుల వాగు నుంచి కుందూలోకి వదలడంతో రాజోలికి కృష్ణా జలాలు చేరాయి. ప్రస్తుతం రాజోలి వద్ద 951 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉందని వచ్చిన నీటిని కుందూకే వదులుతున్నట్లు కేసీ కెనాల్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం కేసీకి నీరు వస్తుందో రాదో అన్న విషయంపై సందిగ్ధంలో రైతులున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఆశాజనకంగా వరద నీరు రాకపోవడంతో, ప్రాజెక్టులో నీటి మట్టం తక్కువ ఉండడంతో కేసీకి నీరు వస్తాయో రావో అని రైతులు మదనపడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షం వస్తే తప్ప కేసీ నీటి విషయంపై స్పష్టత రాదు. ప్రస్తుతం కుందూలో ప్రవహిస్తున్న నీరు కేసీకి మళ్లిస్తారో లేదో చూడాలి. ఇటీవల ఎమ్మెల్యే ఈనెల 20వ తేదీన నీరు విడుదల చేస్తామని తెలిపారు. అయితే వర్షాలు ఆగిపోవడంతో, శ్రీశైలంలో నీరు లేకపోవడంతో ఎంత మేరకు నీరు విడుదల చేస్తారో వేచి చూడాల్సి ఉంది.



## విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

### జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం

రాయచోటి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం అన్నారు. రాయచోటి పట్టణంలోని పెంచల్ రెడ్డి సీనియర్ సెకండరీ స్కూల్ నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 88వ వార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా పురుషోత్తం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ఉద్దేశించి చదువుతోపాటు ఆటలు కూడా ఒక భాగమేనని ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా, ఉల్లాసంగా ఉత్సాహంగా, ఉంటారని దాని ద్వారా ఏకాగ్రత పెరిగి చదువులు పైన దృష్టి పెడతారని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కూడా చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో ప్రయాణించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులు నియోజకవర్గస్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో క్రీడా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి మరియు పి.ఆర్.టి.యు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాస రాజు, ప్రధానోపాధ్యాయులు సదాశివారెడ్డి, శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ కిషోర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు ,ఆటల పోటీల ఇంచార్జ్ నరసరాజు, పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగాలు చెప్పడం జరిగింది.



మదనపల్లెలో ట్రాఫిక్ స్టేషన్‌కు ప్రతిపాదనలు
ఎస్‌పి గంగాధర్‌రావు

IVలో

అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు
ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా

# విద్యార్థులు చిన్న వయస్సు నుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

బద్వేలు అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :



విద్యార్థులు చిన్న వయసు నుండి కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకొని తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చిన వారు అవుతారని ముత్తూట్ పిన్ కార్ప్ మేనేజర్ సుధీర్ రెడ్డి, సచివాలయం ఎడ్యుకేషనల్ సెక్రటరి వెంకటరామిరెడ్డి, అన్నారు ఈ సందర్భంగా ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బద్వేల్ మండల పరిధిలోని చెన్నంపల్లి ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి క్రీడల్లో మంచి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను వారి చేతుల మీదుగా అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్న వయసు నుండి కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చే కొనేలా ముందుకు పోవాలన్నారు, చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి ప్రతిభ చాటాలన్నారు ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు, స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ వారికి ఆదర్శంగా నిలవాలని అప్పుడే మంచి గుర్తింపు తెచ్చుకున్న వారవుతారన్నారు. అనంతరం వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బతి చక్రపాణి ఉపాధ్యాయుడు రమణారెడ్డి శారద దేవి,లు శాలువ పూలమాల తోసత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కిరణ్, సిద్దయ్య, ప్రమీలా, మనికుమార్. వీఆర్వో సాంబశివ లు పాల్గొన్నారు.

# ప్రతిభకు పురష్కారం



బద్వేలు, ఆగస్టు 16 ప్రభాతవార్త :

76 వ స్వతంత్ర దినోత్సవం 2023 వేడుకల సందర్భంగా కడప పోలీస్ పెరేడ గ్రౌండ్ నందు పదకొండవ బట్టాలియన్ లొ పనిచేస్తున్న పోలీస్ ఆఫీసర్స్ కు మరియు మినిస్టీరియల్ స్టాఫ్ కు వారి ప్రతిభను పురస్కరించుకుని వారికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు అదిములపు సురేష్, విజయ రామరాజు, కడప కలెక్టర్ మరియు కె. అంబురజన్, కడప జిల్లాఎస్పీ గారి చేతుల మీదుగా ప్రశంసా పాత్రలను అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా బట్టలియన్ ఆఫీసు నందు జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న బండి శ్రీనివాసులుకి ఆయన ప్రతిభకు ప్రశంసాపత్రం అందచేశారు. బండి శ్రీనివాసులు 2017లొ జూనియర్ అసిస్టెంట్గా నియమితులయ్యారు అప్పటినుండి పనిలో ఎంతో నిబద్ధతో శ్రద్ధతో చేసుకొంటూ సీనియర్ ఆఫీసర్స్ దగ్గర మంచి పేరు తెచ్చుకున్నారు. ఇందుకుగాను వారి కుటుంబసభ్యులు, శ్రేయోభిలషులూ ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రత్యర్థి పార్టీ మద్దతు కోరడం కొనిరెడ్డికి తగదు

## త్వరలోనే కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అవినీతి చిట్టా విప్పుతాం

## మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు మండలం కొత్త పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 13వ వార్డుకు జరుగుతున్న ఉప ఎన్నికల లో వైసిపి నాయకుడు కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రత్యర్థి పార్టీల నాయకుల మద్దతు కోరడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధమని మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మండిపడ్డారు బుధవారం సాయంత్రం మత్స్య కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదేశాల మేరకు పోటీ చేస్తున్న వార్డు అభ్యర్థికి మద్దతు తెలపకపోగా రెబల్ అభ్యర్థిగా తన కుమారుడు హర్షవర్ధన్ రెడ్డిని పోటీలో నిలపడం సరికాదన్నారు. అంతే కాకుండా నిత్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నాయకులను విమర్శించే ప్రత్యర్థి పార్టీల మద్దతు కోరడం సాంప్రదాయానికి విరుద్ధమన్నారు. ఆ కాకుండా ముసుగు తొలగించి నేరుగా వర్ధంతి పార్టీల నాయకుల ఫోటోలతో పోటీకి దిగాలని కొనిరెడ్డికి సవాల్ విసిరారు. కొత్తపల్లె పంచాయతీ పరిధిలో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని కొని రెడ్డి శివచంద్రారెడ్డి అసత్య ఆరోపణలు చేయడంలో అర్థం లేదన్నారు. గత రెండున్నర ఏళ్లుగా కొత్తపల్లి పంచాయతీని అభివృద్ధి పేరుతో 35 నుండి 40 కోట్లు ఖర్చు చేసిన సర్పంచ్ మత్స్యకాలినికి కనీసం ఐదు లక్షల నిధులైన ఖర్చు చేశారా అని ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని నిరూపిస్తే తమ అభ్యర్థి పోటీ నుండి తప్పుకోవడానికి సిద్ధమేనని ఒకవేళ నిరూపించకపోతే కొని రెడ్డి తప్పుకోవాలని సవాల్విస్తారు. పంచాయతీ పరిధిలో కొండిరెడ్డి శివచంద్రారెడ్డి చేసిన అవినీతి చిట్టా త్వరలోనే విప్పుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో 13వ వార్డు అభ్యర్థి పేరం బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త



యోగి వేమన యూనివర్సిటీ ప్రొద్దుటూరు వై.ఎస్.ఆర్.ఇంజనీరింగ్ కళాశాలను వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో భవనాలు అసంపూర్తిగా ఉండడానికి గల కారణాల ను ఇంజనీరింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. వెంటనే తగు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశించారు. తరగతి గదులను తనిఖీ చేశారు. ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థికి హాజరు 75 శాతము తప్పనిసరిగా ఉండాలన్నారు. గైర్హాజరు వల్ల విద్యార్థులు విషయ పరిజ్ఞానము కోల్పోతారని తెలిపారు. అధ్యాపకులు తరగతులకు క్రమం తప్పకుండా వస్తున్నారా, విద్యాబోధన అర్థమవుతోందా అనిఅడిగి తెలుసుకున్నారు. అకడమిక్ కన్సల్టెంట్లతో బేటీ అయ్యారు. ప్రభుత్వ రెగ్యులర్ పోస్టులు భర్తీ చేస్తోందని, ఏపీపీఎస్సీ నిర్వహించే ఆ పరీక్షలకు మీరు అందరూ సిద్ధమవ్వాలని సూచించారు.

# ఐదు మంది జూదరులు అరెస్టు



లక్కిరెడ్డిపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మండలంలోని చింతకుంటవాండ్లపల్లె సమీపంలో 5 మంది జూదరులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ మలికార్జున రెడ్డి తెలిపారు.బుదవారం చింతకుంటపల్లె సమీపంలో కొంత మంది జూదమాడుతుండగా అందిన సమాచారం వే రకు వారి అదుపులోకి తీసుకొని 30 వేల రూపాయలు స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండు పంపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జనసేన పార్టీ సభ్యత్వ కిట్లు పంపిణీ

## పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రందాస్‌చౌదరి

మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :



మదనపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లును వాలెంటీర్స్‌కు అందజేయడం జరిగిందని పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనబ్యాగ్, గాజు టి గ్లాసు, నోట్‌బుక్, పార్టీ ఐడి కార్డులను అందజేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు నియోజకవర్గంలో 3వేలకు పైగా క్రియాశీలక సభ్యులు స్వచ్ఛందంగా చేరినట్లు పేర్కొన్నారు. అన్నమయ్యజిల్లా మదనపల్లె సభ్యత్వ నమోదులో మొదటిస్థానంలో నిలిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి విముక్తి ఏపి అంటూ ఉత్తరాంధ్రాలో పవన్ పర్యటిస్తున్నారో అదే విధంగా మేము కూడా జనసైనికుల్లా పనిచేసి వైసిపిని ఇంటికి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్‌రాయల్, ఐటి ప్రధాన కార్యదర్శి రాజేష్‌కుమార్, గడ్డం లక్ష్మీపతి, సనావుల్లా, కుమార్, గండికోట లోకేష్ కుమార్, జంగాల గౌతం ప్రసాద్, క్రాంతి నవాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో రేషన్‌పంపిణీ జరగాలి

## తహశీల్దార్ భీమేశ్వర్‌రావు

కురబలకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త :



రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు సమన్వయంతో ప్రతి నెలా రేషన్‌బియ్యం సజావుగా పంపిణీ జరిగేలా కృషి చేయాలని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో రేషన్‌డీలర్లు, ఎండియు ఆపరేటర్లు సమావేశం నిర్వహించారు. ప్రతినెలా 1నుంచి 5వరకు ఐసిడిఎస్ మధ్యాహ్నభోజన పథకానికి రేషన్ పంపిణీ చేయాలని ఎండియులను ఆదేశించారు. బియ్యం బదులు రాగులును రేషన్‌కార్డుదారులు కొంతమంది తీసుకోవడం లేదని, రాగులు తూకాల్లో తరుగులు వస్తున్నాయని రాగులుబదులు బియ్యమే ఇవ్వాలని డీలర్లు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. రేషన్ పంపిణీలో అక్రమాలు జరగకుండా ఫిర్యాదులు రాకుండా చూడాలని తహశీల్దార్ కోరారు. ఈ సమావేశంలో సిఎస్‌డిటి రెడ్డప్ప, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, డీలర్లసంఘం నాయకులు రాఘవరెడ్డి, మహమ్మద్‌సాబ్, శివరామప్పనాయుడు, డీలర్లు పాల్గొన్నారు.

# ఎస్‌పిచే పోలీస్‌స్టేషన్ తనిఖీ

కురబలకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా ఎస్‌పి గంగాధర్ రావు బుధవారం ముదివేడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. నేరాల నియంత్రణకు కృషి చేయాలని ఎస్ఐ, సిబ్బందికి సూచించారు. అంగళ్ళు అల్లర్లలో దెబ్బతిన్న వాహనాలను ఎస్‌పి పరిశీలించారు. ఆయన వెంట బి.కొత్తకోట ఎస్ఐ మోహన్, ముదివేడు ఎస్ఐ మొబీన్‌తాజ్‌లు పాల్గొన్నారు.

# 23నుంచి పల్లెబాట కార్యక్రమం



కురబలకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మండలంలో ఈనెల 23నుంచి ఎమ్మెల్యే పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచ్‌లు,గ్రామ సెక్రటరీలు, ఎంపిటిసిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో అన్ని గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఆరా తీయాలన్నారు. అర్హులుగా ఉండి ఎవరైనా సంక్షేమ పథకాలు రానివారు ఉంటే పేర్లు నమోదు చేయాలన్నారు. సమస్యలను పరిష్కారంకు చొరవ చూపాలన్నారు. అభివృద్ధి పథకాల ప్రారంభోత్సవాలకు శిలాఫలకాల ఏర్పాటుకు సన్నాహాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు భూదేవి, రమణారెడ్డి, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, సర్పంచ్‌లు, గ్రామ సెక్రటరీలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి వెంట శబరిమలైకు వెళ్ళిన జడ్పిటిసి

రామసముద్రం, ఆగస్టు 16 ప్రభాతవార్త :



రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి రామసముద్రం జడ్పిటిసి రామచంద్రారెడ్డి శబరిమలైకు బుధవారం బయలుదేరి వెళ్లారు. స్థానిక దేవాలయంలో ఇరుముడి కట్టుకొని ఆయనతోపాటు ఎంపిపి రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, కన్వీనర్ నందరెడ్డి, మినికి సుబ్బారెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, రాధారెడ్డి, దర్శన్, ఇతర నాయకులు బయలుదేరి వెళ్ళారు.

# ప్రజల భవిష్యత్తుకు భరోసా టిడిపితోనే సాధ్యం

## టిడిపి ఇన్‌చార్జి జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీనివాస నగర్ వీధి లో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారి "భవిష్యత్తుకు గ్యారెంటీ" కలిగించేలా తెలుగుదేశం పార్టీ ముందస్తు మానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ గోలే, కరిముల్లా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, సుర సుర శ్రీనివాసులు, 39 వార్డ్ పాణ్యం సుబ్బరాయుడు, ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య అధ్యక్షుడు మిట్టా బాలచరణ్ , టింబర్ డిపో షఫీ, కదీర్, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు తమటం భరత్ కుమార్ రెడ్డి, నాయకులు , కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు

# మహిళా శక్తితోనే మహిళాభివృద్ధి

గాలివీడు, ఆగస్టు 16 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న మానిఫెస్టోని మహిళా శక్తితోనే మహిళా సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ పార్థసారథి రెడ్డి, రాజంపేట పార్ల మెంటరీ టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి బి.చంద్రకళ పేర్కొన్నారు, బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గాలివీడు మండలం లోని ఎగువ గొట్టివేడు, బోరెడ్డిగారి పల్లి, పూలు కుంట పంచాయితీలలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. వారు ఇంటి ఇంటికి తిరిగి టిడిపి మేనిఫెస్టో లో మహిళలకు ప్రవేశపెట్టిన పథకాల గురించి తెలియచేశారు. సంవత్సరానికి మూడు సిలిండర్లు, 18సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500లు, కుటుంబంలో చదువుకుంటున్న విద్యార్థుల అందరికి రూ.15 వేలు, అందించడం తో పాటు జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, రాజంపేట పార్లమెంట్ మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి సిద్దక స్వాతి, క్లస్టర్ ఇంచార్జి సత్యరెడ్డి మాజీ ఎంపీటీసీ అంజనమ్మ టిడిపి మహిళా నాయకురాలు శాంతమ్మ, సుగుణ, భూమిక, చిట్టెమ్మ, శ్వేత ,మల్లమ్మ, మాజీ వాటర్ సెట్ చైర్మన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి ,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి టిడిపి నాయకులు రామాంజుల రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల పేరుతో భారాలు వద్దు

## సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

రాయచోటి, ఆగస్టు 16 ప్రభాతవార్త :



విద్యుత్తు ట్రూ ఆఫ్ చార్జీల భారాలు ఉపసంహరించుకోవాలని, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ చార్జీల బాదుడు ఆపాలని, స్మార్ట్ మీటర్ల పేరు తో లక్షల కోట్లు ప్రజలపై భారాలు వేసే విద్యుత్ సంస్కరణల బిల్లు 202 రద్దు చేయాలని, రూ. 18 లక్షల వ్యయం తో పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయవద్దని సీఐటీయూ జిల్లాప్రధాన కార్యదర్శి రామాంజులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామాంజులు మాట్లాడుతూ గాలి, నీరు తర్వాత విద్యుత్తు ప్రజల నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. 1948 నుంచి విద్యుత్ కంపెనీ చట్టం, విద్యుత్ బోర్డు ఏర్పడినో లాస్, నోగేయిన్ విధానంతో ప్రజలకు విద్యుత్తు సౌకర్యాలు, సేవా దృక్పథంతో అందించాలని, మన దేశ రాజ్యాంగ నిర్మాతలు, సేవకులైన పాలకులు, ప్రభుత్వాలు నిర్ణయించారన్నారు. ప్రైవేట్ ఆపరేటర్ల ప్రయోజనాల కోసం 2003 సంవత్సరంలో విద్యుత్తు చట్ట సంస్కరణలు, పాలకులు స్వప్రయోజనాల కోసం తెచ్చారన్నారు. 2021లో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రూ.3,669 కోట్లు ప్రజల నుంచి ప్రభుత్వాలు వాడిన విద్యుత్ చార్జీల కన్నా ఎక్కువగా వసూలు చేశారన్నారు. 2023లో ప్రజలపై రూ. 3083 కోట్ల అదనపు భారం వినియోగదారులపై పడింద న్నారు. ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రభుత్వాలు ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యస్. ఓబులమ్మ జిల్లా కమిటీ సభ్యులు జి. భోగేశ్వరయ్య యం. లక్షమిదేవి మండల అధ్యక్షుడు యస్ భాస్కర్ లు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధి చెందాలంటే దళితుల్లో సమైక్యత పెరగాలి

లక్కిరెడ్డిపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :



దళితులు అభివృద్ధి చెందాలంటే దళితుల్లో సమైక్యత పెరగాలని రాష్ట్ర జైబీమ్ దళిత మిత్ర సంఘం అధ్యక్షులు రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం అనంతపురం హరిజనవాడిలో దళిత మిత్ర సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన దళితుల గురించి పటించుకొనే నాధుడే లేరని ఓట్లు కోసం వాడా వాడల "పర్యటించి దళితుల ఓట్లు దండుకుంటున్నారని మన దళిత జాతి మేల్కొని సమైక్యతో పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. నూతన కమిటీ ఏర్పాటుచేశారు అనంతరం జైబీమ్ దళిత మిత్ర సంఘం నూతన కమిటి ఏర్పాటు చేశారు. లక్కిరెడ్డిపల్లె మండల అధ్యక్షుడిగా గంపల నాగేశ్వరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము ఓబులేసులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల అధికారం ఈ ప్రతినిధి అబ్బవరం నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షరాలు బుజ్జమ్మ, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు తలారి శంకరయ్య, కార్యవర్గ సభ్యులు గంపల ఆంజనేయులు, అన్ననయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షులు తుర్ల నరసింహ,కొమ్ము వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సబ్ రిజిస్టర్‌గా ప్రశంసా పత్రం అందుకున్న రాజశేఖర్‌కు సన్మానం



లక్కిరెడ్డిపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

లక్కిరెడ్డిపల్లి లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇంచార్జి సబ్ రిజిస్టర్ గా పనిచేసి రాజశేఖర్ కు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సబ్ రిజిస్టర్ ఆఫీసర్ గా మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి , అన్నమయ్య కలెక్టర్ పిఎస్ గిరీష్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. బుధవారం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది తో పాటు స్టాంప్ వండర్స్ కలిపి రాజశేఖర్‌కు దుశాలువాలలతో సత్కరించారు. సందర్భంగా కేక్ కట్ చేయించి రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రాజశేఖర్ రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొంది మంచి ఉన్నత స్థితి కి చేరుకోవాలని సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది,స్టాంప్ వెండర్స్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ శవం

కురబలకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త :



మండలంలోని పిచ్చలవాండ్లపల్లె, దాదంవారిపల్లె సరిహద్దులో బుధవారం గుర్తు తెలియని మహిళ శవాన్ని కనుగొన్నారు. మృతదేహం బాగా కుళ్ళిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. గుర్తుపట్టలేని విధంగా మారింది. గ్రామస్థులు కనుగొని పోలీసులకు సమాచారం అందించారు. ముదివేడు ఎస్ఐ మొబీన్‌తాజ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

# పక్కాగా ఓట్ల వెరిఫికేషన్

వీరబల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :



మండలం లోని సానిపాయ గ్రామం బూతు నెంబర్ 230లో పార్టీ ఆదేశానుసారం, మండల పార్టీ అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు సూచన మేరకు బి యల్ ఓ వి.అర్.ఓ లతో కలిసి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు సానిపాయ గ్రామం ,వెల్లులూరివాండ్ల పల్లే, నేతివాండ్ల పల్లె, క్రిష్ణమయ్య గారి పల్లె లో ఇంటింటా తిరిగి చనిపోయిన వారి ఓట్లను మరియు డోర్ నెంబర్ లేని ఓట్లను గుర్తించి చనిపోయిన వారి ఓట్ల కు ఫ్రాం సెవెన్ ఎంటర్ చేసి బి యల్ ఓ లకు ఇవ్వడం జరిగింది. అలాగే ఓట్లు లేని వారిని గుర్తించి ఓట్లు నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి.ఎల్.ఓ నేతి రమేష్ పాల్గొన్నారు.

# శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ ఆధ్వర్యంలో మాస శివరాత్రి సంబరాలు

ఖాజీపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :



శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వయంభు శ్రీ పుష్పచలేశ్వర దేవస్థానంలో మాస శివరాత్రి సంబరాలు ప్రతి నెల వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అధిక శ్రావణ బహుళ చతుర్దశి నాడు మాస శివరాత్రి సంబరాలలో స్వామి వారి భక్తులు మాస శివరాత్రి సంబరాలు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజ అనంతరం శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాదంను స్వీకరించారు. శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ చైర్మన్, ఫౌండర్ అంబాబత్తుల అండకొండ రాముడు, పి.ఎన్ అశ్విని స్వామి వారికి నాగాభరణం, పెద్ద గంట ఏర్పాటు చేశారు. కోట్లురు పంచాయితీ ప్రెసిడెంట్ తేలిదెల చిన్న పుల్లయ్య దంపతులు, కుమారి హేమలత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ చైర్మన్, ఫౌండర్ అంబాబత్తుల అండకొండ రాముడు, పిఎన్ అశ్విని, ఏ రామతోలసి, ఏ రామ స్వామీ, ఏ లక్షుమ్మ, అబ్బాయిగారి వెంకట సాయి, జింఖా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు పురష్కార అవార్డు

రామాపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :



మండల స్థాయిలో నిజాయితీగా విధులు నిర్వహించిన అధికారులకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఉత్తమ పురస్కారాలు అందించారు జిల్లా కేంద్రమైన రాయచోటి లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మండలంలో ఉత్తమ సేవలు అందించిన ఎంపీడీవో హైదరవల్లికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్ జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ గంగాధర రావు ల చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం కార్యాలయ సిబ్బంది, నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# వినయ్ కుమార్‌ను సత్కరించిన శ్రీశ్రీశ్రీ దేవనాధ జీయర్ స్వామి

రాయచోటి, ఆగస్టు 16 ప్రభాతవార్త :




హైదరాబాదు పట్టణంలోని తెలంగాణ సరస్వతి పరిషత్ నందు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో కళ క్షేత్ర ది డాన్స్ అకాడమీ వారు ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా యూత్ ఐకాన్ వినయ్ కుమార్‌కు శ్రీశ్రీశ్రీ దేవనాధ జీయర్ స్వామి వారి చేతుల మీదగా సత్కరించారు. విద్యార్థి దశ నుండే ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు రక్తదానం, అన్న దానం, మెడికల్ క్యాంపులు, అవగాహన సదస్సులు, మొక్కలు నాటడమే కాక విద్యార్థులలో ఉండే నైతిక విలువలను నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించరు వినయ్ అతి చిన్న వయసులోనే ఉత్తమ సేవలతో ప్రజల్లో గుర్తింపు పొందినందుకు గాను ఘనంగా సత్కరించారు. ఈ ఘన సత్కారం 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను అని వినయ్ కుమార్ తెలిపారు.

# ప్రసాద్‌బాబు చేతుల మీదుగా మెకానిక్‌లకు ఐ.డి. కార్డులు పంపిణీ

రాయచోటి, ఆగస్టు 16 ప్రభాతవార్త :



రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో బుధవారం రాయచోటి టు వీలర్ మెకానిక్‌లకు ఐడి కార్డులు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ పంపిణీ చేశారు అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు హబిబుల్లా ఖాన్, ఉపాధ్యక్షులు షరీఫ్, ఆనంద్, కార్యదర్శి షౌకత్, సంయుక్త కార్యదర్శి మహబూబ్ బాషా, కోశాధికారి ఆయాస్ మిగతా సభ్యులతో సీనియర్ మెకానిక్ కుమార్‌తో కలిసి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబును కలిసి ఆయన చేతులమీదుగా గుర్తింపు కార్డులు మెకానిక్‌లకు అందజేసారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ మీకు ఏ సమస్యలు వచ్చినా నా వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని, అలాగే మీరందరూ ఐకమత్యంగా వుండాలని కోరారు.

# మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి సుడిగాలి పర్యటన

రామసముద్రం, ఆగస్టు 16 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలో మల్లెల పౌండేషన్ అధినేత, యువనాయకులు మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి మండలంలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈయన మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా పలు పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సూచించారు. మల్లెల పౌండేషన్ స్థాపించినప్పటి నుంచి జిల్లా, మండల, పలు గ్రామస్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవా దృక్పదంలో పలు ఆలయాలకు గ్రానైట్ వితరణ చేసి, అనాధలకు పెళ్లికానుక, రంజాన్‌తోఫా, ఉగాది పండగకు పేదలకు బట్టలు పంపిణి వంటి కార్యక్రమాలు నిర్వహించి పలువురి మన్ననలు పొందుతున్నారు. జాతర జరిగే ప్రదేశాలల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆయన వెంట కొండూరు శ్రీనాథ్‌రెడ్డి, పాపిరెడ్డి, నరేంద్ర, ఆది, బాషా, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేరు మార్చుకోబడినది**

ఎస్. దస్తగిరమ్మ (పాతపేరు), భర్త : కామలూరి భవాజి, డో.నెం. 2/71, సొసైటి వీధి, కురబలకోట మం॥ అన్నమయ్య జిల్లా, ఎ.పి., కామలూరి షరీనా (కొత్త పేరు)గా మార్చుకోబడినది. కావున గమనించగలరు.

**మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సిద్దవటం**

ఇ.పి. నెం. 17/2022
ఇన్
ఓ.ఎస్.నెం.110/2021

బయనబోయిన మస్తాన్ బాబు,
తండ్రి : బి. వెంకటరమణ
యాదవ వీధి, భాకరాపేట,
సిద్దవటం మండలం,
వైఎస్.ఆర్. కడప జిల్లా. డి.హెచ్.ఆర్/వాది

వర్సెస్

1. శ్రీమతి జి. భాగ్యమ్మ, భర్త: (లేట్) జి. బాలస్వామి
2. జి. కళ్యాణరావు తండ్రి : జి. బాలస్వామి
3. కళ్యాణి తండ్రి : జి. బాలస్వామి
11వ బెటాలియన్, ఎ.పి.ఎస్.పి.
భాకరాపేట, వై.ఎస్.ఆర్. కడప జిల్లా. జె.డి.ఆర్స్/ప్రతివాదులు

పబ్లిక్ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా డి.హెచ్.ఆర్, పైన తెలిపిన జె.డి.ఆర్స్‌కు వ్యతిరేకంగా ఎగ్జిక్యూషన్ పిటిషన్ దాఖలు చేసినారు. సదరు కేసు పై కోర్టు నందు 22-08-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా ఉన్నది. పై తేదీన పై గంటలకు జె.డి.ఆర్స్ గాని లేక వారి తరపున లాయర్ కాని హాజరు కావలెను. లేనియెడల జె.డి.ఆర్స్‌కు పరోక్షంగా కేసు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు వి. రాఘవేంద్రరావు
వాది తరపున న్యాయవాది

## వైఎస్ఆర్ బీమా ఆర్థిక సాయం అందజేత

**కలికిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



కలికిరి మండలం మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీ పాత హరిజనవాడలో లబ్ధిదారుడు ఎం.రెడ్డిశేఖర్‌కు వైఎస్ఆర్ బీమా ఆర్థిక సాయం మొదటి విడతగా ప్రభుత్వం అందించిన రూ.15వేలు ఆర్థిక సాయాన్ని కలికిరి మండలం ప్రత్యేక ఆహ్వానితులు ఎస్.శివాజీ, స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరాంలు అందజేశారు. పాత హరిజనవాడకు చెందిన ఎం.రెడ్డయ్య(30) అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబాన్ని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరామర్శించి తనవంతుగా ఆర్థిక సాయం అందించి అలాగే వైఎస్ఆర్ బీమా ఆర్థిక సాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఆర్థిక సాయం రూ.10వేలు, మృతుడు రెడ్డయ్య సోదరుడైన ఎం.రెడ్డి శేఖర్‌కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎ.రామకృష్ణ, ఎం.సహదేవ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అనుమానాస్పద మృతి

**తంబళ్లపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



ఓ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన తంబళ్లపల్లె మండలం రామాపురం గ్రామంలో చోటు చేసుకుంది. రామాపురానికి చెందిన కొల్లే ఆనంద్‌తో పెద్దమండెంకు చెందిన ప్రసన్నతో 2019లో వివాహమైంది. వీరిరువురు విద్యావంతులు కావడంతో కొంతకాలం బెంగళూరులో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగించేవారు. అనంతరం బెంగళూరు నుంచి ఆ దంపతులు స్వగ్రామానికి చేరుకొని వ్యవసాయం చేసుకోసాగారు. వీరికి హిమబిందు (4), విక్రమాదిత్య(2) పిల్లలున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ప్రసన్న స్వగృహంలోని వంట గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న భర్త ఆనంద్, గ్రామస్థులు హుటాహుటిన ప్రసన్నను తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రికి చికిత్సకు తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతి వార్త విన్న భర్త ఆనంద్‌తో పాటు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్సై లోకేష్‌రెడ్డి కేసు నమోదు చేసి ప్రసన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెకు తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన ఓటర్ల నమోదుపై దృష్టి సారించండి

**– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సందీప్‌కుమార్**

**తంబళ్లపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గంలో నూతన ఓటర్ల నమోదు తక్కువగా ఉందని క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఓటర్ల నమోదు చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సందీప్‌కుమార్ సూచించారు. బుధవారం ఆయన తహసీల్దార్ సమీక్ష జరిపారు. బీఎల్ఓలు 18 ఏళ్ల పైబడిన ఓటర్ల నమోదులో చురుగ్గా పని చేసేలా చూడాలన్నారు. అదే విధంగా 80 ఏళ్లు దాటిన వృద్ధుల ఓటర్ల నమోదపై పూర్తి స్థాయిలో విచారణతో పాటు ఓటర్ల జాబితాలో తప్పులుంటే అక్కడికక్కడే విచారణ చేసి సరిదిద్దాలన్నారు. ఓటర్ల విచారణ సమయంలో బీఎల్ఓలు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా సరి చేయాలన్నారు. తహసీల్దార్లు శ్రీనివాసులు, భీమేశ్వరరావు పాల్గొన్నారు.

## చిన్న కొత్తపల్లిలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

**ఒంటిమిట్ట ఆగస్టు 16 ప్రభాతవార్త:**




మండలంలోని చిన్న కొత్తపల్లిలో బుధవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి ప్రదానకార్యదర్శి బొబ్బిలిరాయుడు, బిసి సెల్ ప్రదాన కార్యదర్శి ఐవారయ్య, బూత్ కమిటి కన్వీనర్ కట్టాగోపాలకృష్ణ, గ్రామ కమిటి ఆద్యక్షుడుశ్రీకాంత్‌ల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజంపేట ఇన్‌చార్జి ఆదేశాల మేరకు ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా వారు ఇంటింటికి తిరిగిప్రతి ఒక్కరి రేపుతెలుగు దేశం పార్టీ ఆదికారంలోకి వస్తే మినీమేనిఫెస్టోగురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్‌ఆద్యక్షురాలు ఆనుసూయమ్మ,,మండల టిడిపి నాయకులు, ఎంవిరమణ, ఆలూరి ప్రసాద్, కిరణ్‌కుమార్, మౌలాలి,వెంకటసుబ్బయ్య, కృష్ణమూర్తి,శ్రీహరి, వెంకటరమణ, సుజాత,సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గోన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం

**ఓబులవారిపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



రెవెన్యూ శాఖలో ప్రతిభకు పట్టం కట్టడం ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు ప్రతి ఏడాది ఆగస్టు 15న ఓబులవారిపల్లె రెవెన్యూ పోలీసు శాఖలోని వారి సేవలకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు గుర్తించి వారికి ఉత్తమ విధి నిర్వహణలో ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేసినందుకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారాలు అందించి అందుకు పై అధికారులు గుర్తించి వారి సేవలకు ప్రశంసా పత్రాలు అందించడం ఎంతో అభినందనీయమని రెవెన్యూ అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతిభకు పురస్కారం

**సిద్దవటం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



76వ స్వాతంత్ర్య దినోత్సవం 2023 వేడుకలు సందర్భంగా కడప పోలీస్ పరేడ్ మైదానంలో 11వ బెటాలియన్‌లో పనిచేస్తున్న పోలీసు ఆఫీసర్స్‌కు మరియు మినిస్టీరియల్ స్టాఫ్‌కు వారి ప్రతిభను పురస్కరించుకొని వారికి ఏపీ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్, కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్‌ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా బెటాలియన్ ఆఫీసు నందు జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బండి శ్రీనివాసులుకు ఆయన ప్రతిభకు ప్రశంసా పత్రం అందజేశారు. బండి శ్రీనివాసులు 2017లో జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి పనిలో ఎంతో నిబద్ధతో శ్రద్ధతో సీనియర్ ఆఫీసర్స్ దగ్గర మంచి పేరు తెచ్చుకున్నారు. ఇందుకు గాను వారి కుటుంబ సభ్యులు మరియు శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేశారు.

## తప్పులు లేని ఓటర్ల జాబితాకు సహకరించాలి

**ఆర్డీఓ ఎంఎస్.మురళి**



**మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకు అందరు సహకరించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి కోరారు. బుధవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ ఈనెల 21వరకు జరుగుతుందన్నారు. బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను పరిశీలించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా నమోదైన చేర్పులు, మార్పులను జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా సవరణలపై సలహాలు, సూచనలు తెలిపాలని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు జంగాల శివరామ్, కాంగ్రెస్ పార్టీ రెడ్డిసాహెబ్, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ మహబూబ్‌చాంద్, సిఆర్.మంజులు, బిఎల్ఓలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు



**మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

మండలంలోని బసినికొండ రెవెన్యూ గ్రామం బిఎన్‌రెడ్డి కాలనీలో ప్రభుత్వ స్థలంలో రెవెన్యూ అధికారులు హెచ్చరికబోర్డును ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ బిఎన్‌రెడ్డి కాలనీలోని సర్వ నెంబర్ 1లో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై క్షేత్రస్తాయిలో సంబందిత విఆర్‌ఓ, సచివాలయ అధికారులు విచారణకు ఆదేశించామన్నారు. ఈ స్థలం ఆక్రమణలకు గురికాకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామన్నారు.

## అద్యాపకురాలు హత్యకేసులో ఒకరు అరెస్టు

**మదనపల్లెక్రైం, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

ప్రైవేటు కళాశాల అధ్యాపకురాలు రుక్సానా హత్యకేసులో మరొకరిని అరెస్టు చేసినట్లు సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. బుధవారం పట్టణంలోని సైదాపేటకు చెందిన షేక్ హుస్సేని కుమారుడు షేక్ మౌలా అలియాస్ షేక్ ఇమ్రాన్(23) అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. రుక్సానా హత్యకేసులో ప్రధాన నిందితురాలు ఆయిషాను అరెస్టు చేయాల్సి ఉందని ఆమె పరారీలో ఉండడంతో గాలిస్తున్నట్లు సిఐ తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**చైర్‌పర్సన్ మనూజారెడ్డి**



**మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

చంద్రాకాలనీలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తానని మదనపల్లె మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. బుధవారం ఆ పాఠశాలను ఛైర్‌పర్సన్ స్థానిక కౌన్సిలర్ ఆర్‌వి.శివారెడ్డి, ప్రిన్సిపాల్ వసుంధరదేవితో పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన, రుచికరమైన భోజనం, భద్రతాపరంగా చూస్తున్నట్లు విద్యార్థులు తెలిపారన్నారు. సమస్యలను రాతపూర్వకంగా ఆమెకు రాసిఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు, వైఎస్ఆర్ నాయకులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం

**సున్ని మాషాయిఖీన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జకావుద్దీన్ సాహెబ్**



**పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్తః**

దేశ సమగ్రత కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్దంగా ఉంటామని సున్ని మాషాయిఖీన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జకావుద్దీన్ సాహెబ్ అన్నారు. స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి కలికిరి మండలం మహల్‌లో ఏక్‌షామ్ ఆజాది కేనామ్ పేరిట అఖిల భారత ఉర్దూ కవి సమ్మేళనం జరిగింది. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం లభించిందన్నారు. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందిరిపై ఉందన్నారు. రా ష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ మాట్లాడుతూ స్వా తంత్ర్య దినోత్సవం సందర్భంగా మత సామరస్యం, జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు దోహద పడేలా ఉర్దూ కవి సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉర్దూ బాషలో నిర్వహించే కవి సమ్మేళనం ఐక్యత సాధ్యమవుతుందన్నారు. ఉర్దూ మన దేశంలో పుట్టి పెరిగిన బాష, హదయాలను కలిపే బాష అన్నారు. ఉర్దూ బాషాభివద్దికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను తెలిపారు. ఉర్దూ కవులు దేశ భక్తికి సంబంధించిన కవితలు వినిపించారు. డైరెక్టర్లు అబ్దుల్ కలీమ్, నూరుల్లా, ఖాదర్‌సాహెబ్‌లతో పాటు కవులను ఈసందర్భంగా దుశ్శాలువతో , మెమోంటో, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కడప షహమీరియా దర్గా పీఠాధిపతి సయ్యద్ హుసేనిబాషా సాహెబ్, ఆఘామెహిద్దీన్, నఖీవుల్లా, వివిధ జిల్లాలకు చెందిన సున్నీ మషాయఖీన్ ప్రతినిదులు, ఉర్దూ సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

## లింగోధ్భావ మహాశివుడికి అన్నాభిషేకం

**వాల్మీకిపురం, ఆగస్టు 16ప్రభాతవార్తః**




పట్టణ పొలిమేర్లలోని ధర్మపతంలో అధిక శ్రావణ మాస ఆమావాస్య రోజున లింగోధ్భావ మహాశివుడికి బుధవారం వేద పండితులు మంత్రోచ్చారణల మద్య కన్నుల పండుగగా అన్నాభిషేకం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ఉదయం సుప్రభాతసేవతో కార్యక్రమాలు ప్రారంభమై స్వామివారికి జలాభిషేకం, పాలాభిషేకం, పసుపు, కుంకుమ, చందనం, విభూతి అభిషేకాలు నిర్వహించారు. తదుపరి కన్నుల పండుగగా స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై మహాశివుడికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు ఆలయ అభిరాం స్వామి, భాషికాచార్యులు, ఆలయ అభివద్ది కమిటీ సభ్యులు మురి, సారధి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌షెడ్డు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కేవి.పల్లె,ఆగస్టు 16 ప్రభాతవార్తః**

వాటర్‌షెడ్డు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఆర్ఈ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చంద్రారెడ్డి అన్నారు మండలంలోని వడ్లకుంటలో బుధవారం సీఆర్ఈ సంస్థ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తిరుపతి వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త రవీంద్రనాధరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునికి పద్దతులు పాటించాలన్నారు. అనంతరం కలుపు నివారణ, నీటియాజమాన్య పద్దతులపై వివరించారు. కార్యక్రమంలో సీఆర్ఈ సంస్థ సభ్యులు,వాటర్‌షెడ్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## 4 లీటర్ల నాటుసారా స్వాధీనం- ఒకరు అరెస్టు



**పీలేరు,ఆగస్టు 16 ప్రభాతవార్తః**

మండలంలోని జాండ్ల పంచాయతీ జాండ్ల గ్రామంలో బుధవారం దాడులు నిర్వహించగా మూడు అరుణ వద్ద 4లీటర్లు నాటుసారా కలిగి ఉండగా అమెను అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ సీఐ గురు ప్రసాద్ తెలిపారు. దాడిలలో ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది యోగానంద, సుధాకర్, లోకేష్, మహేశ్వరిలు పాల్గొన్నారు.

## తెల్లఛామంతిపూల ధరలు కలకల కిలో రూ.50

**రామసముద్రం, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

శ్రావణమాసం పండు గల సంధర్భంగా తెల్ల ఛా మంతి పూల ధరలు కలకలలాడుతున్నాయి. కిలో రూ.50 పలుకుతూ రైతుల లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఆషాడమాసంలో ధరలు వెలవెలబోయినా శ్రావణమాసంలో వచ్చే పండుగలకు పూల ధరలు పెరిగినట్లు వ్యాపారులు అంటున్నారు. ఒక్క ఛామంతి పూలేకాకుండా కాగడాలు, కనకంబరాలు, లిల్లీపూలకు కూడా ధరలు బాగా పెరిగినట్లు రైతులు తెలిపారు. దుఖానాలలో వ్యాపారులు ధరలు మరింత పెంచి అమ్ముతుండడం విశేషం. ప్రస్తుతం పూలు కోస్తున్న రైతులకు కాసుల వర్షం కురుస్తోంది.

## ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీసు మెడల్ అందుకున్న ఏఎస్పై భాస్కర్



**కడప క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో అంకిత భావంతో 36 ఏళ్ల పాటు ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించి ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న కడప టుటౌన్ ఏఎస్పై పి.భాస్కర్‌ను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు. ఆగస్టు 15న రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఇండియన్ పోలీసు కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్ కలిసి భాస్కర్ ఇండియన్ పోలీసు మెడల్‌కు సిఫార్సు చేసినందుకు జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తిస్తూ ఉన్నతాధికారుల, ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ ఆకాంక్షించారు.కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘన సన్మానం..



**కడప కార్పొరేషన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

ఏపీ ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా నియమితులైన మేసా ప్రసాద్‌ను వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సి.హెచ్.వినోద్, వైఎస్ఆర్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువా, 1వ డివిజన్ కార్పొరేటర్‌చెన్నయ్య, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బండి రమణలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేసా ప్రసాద్ తన పదవికి న్యాయం చేస్తారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడతారని తెలిపారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శాంసన్, శివ, ఖాదర్‌బాషా, నరసింహా పాల్గొన్నారు.

## 18న రాష్ట్ర స్థాయి ఉక్కు సదస్సు జయప్రదం చేయండి



**జమ్మలమడుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

కడప ఉక్కు సాధన కోసం కడప ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో డీవైఎఫ్ఐ యువజన సంఘం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడపలో ఈనెల 18న రాష్ట్ర స్థాయి ఉక్కు సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఉక్కు సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. ఈ సదస్సుకు జిల్లాలోని నిరుద్యోగ యువత, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాఘవ, సూరి, నవీన్, భరత్‌కుమార్‌రెడ్డి, చరణ్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కన్సల్టేషన్ సమావేశం

**కడప లీగల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

జువైనల్ జస్టిస్ కమిటీ హైకోర్టు ఆఫ్ ఏపీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి సూచనల మేరకు జువైనల్ జస్టిస్ కమిటీ సిఫార్సులపై చైల్డ్ వైరుద్యానికి సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి కన్సల్టేషన్ మిటింగ్ న్యాయ సేవా సదన్, కడప నందు 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.గీతా, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ, ఫుల్ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ ఎం.ప్రదీప్‌కుమార్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జువైనల్ జస్టీస్ చట్టం, పిల్లల నేరాల విచారణ, సైకాలజిస్ట్‌లతో కౌన్సెలింగ్, మళ్లింపు, నిర్బంధానికి ప్రయత్నాలు తదితర వాటిపై సూచనలు, సలహాలు అందించారు. పిల్లల స్నేహపూర్వక విధానాలకు హక్కు, వృత్తి నైపుణ్య కోరఉన్న్లు, మందుల దుర్వినియోగం, నేర బాధ్యత కనీస వయసు, క్రిమినల్ మెజార్టీ వయసు తదితర అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో కె.భార్గవి, డా.వి.బి.రాజ్‌కుమార్, రమాకాంత్, సుభాష్ యాదవ్, సునీత, పద్మావతి, నిత్యకుమార్, శిరీష, చెన్నారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకట రాముడు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## లోన్ యాప్స్ మాయలో పడొద్దు

**కడప క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

లోన్ యాప్‌ల మాయలో పడొద్దని మానసిక వేదనకు గురి కావద్దని జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాల్లో ప్రజలకు పోలీసు అధికారులు సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సులువుగా అప్పులు లభిస్తోందని ఫేక్ లోన్ యాప్‌లలో చిక్కొద్దన్నారు.

## పోలింగ్ బూతుల నిర్వహణపై అవగాహన

**కమలాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలా తహసీల్దార్లు అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఎన్నికలకు సంబంధించిన వివిధ పోలింగ్ బూతుల నిర్వహణ తదితర అంశాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్, స్థానిక తహసీల్దార్ సరస్వతి, మిగతా తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**కమలాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



కమలాపురం మండలంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఎరువుల దుకాణం బుధవా రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎరువుల రికార్డులను పరిశీలించారు. ఈ పోస్ మిషన్ నిల్వ లు, స్టాక్ రిజిస్టర్‌లో బ్యాలెన్స్‌ను వ్యత్యాసం లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎరువులను ఎంఆర్‌పీ ధరలకు విక్రయించాలన్నారు. ప్రతి ఎరువుల దుకాణాదా రుడు స్టాక్ బోర్డు మరియు ధరలను రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి దస్తగిరి, ఎరువుల దుకాణాదారులు పాల్గొన్నారు.

## జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదు

**- ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి. రమణారెడ్డి**

**పోరుమామిళ్ళ రూరల్, 16ప్రభాతవార్త:**

బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు మూడు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పోరుమామిళ్లలో ఎస్టీయు భవన్‌లో నిర్వహించి కార్యకర్తల సమావేశంలో రమణారెడి మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు వారు పనిచేసే స్థానాలలో క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ కానందున మూడు నెలలు జీతాలు రాక ఆర్థిక సమస్యలతో అల్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం. రామక్రిష్ణారెడ్డి, బి. సుబ్బారెడ్డి, జనార్దన్‌రెడ్డి, విజయ భాస్కర్, పుల్లారెడ్డి, రీజనల్ కనీ ్వనర్ కె. పుల్లయ్య, కోకన్వీనర్ వెంకటసుబ్బయ్య, వివిధ మండలాల అధ్యక్షులు వి.వి. క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరిమీద కక్ష్య సాధింపులు లేవు

**చట్ట ప్రకారమే మేము వ్యవహరించాం – తహశిల్దారు శిరీషా**

**చిట్వేలి, ఆగస్టు 16 ప్రభాతవార్త**



వ్యక్తిగతంగా ఎవరి మీద కక్ష్య సాధింపు మాకు లేదని, చట్టప్రకారమే మేము వ్యవహరించామని చిట్వేలి తహశిల్దారు శిరీషా పేర్కొన్నారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం రాజుకుంట గుత్తి నరసింహులు రేషన్ పంపిణీ విషయంలో తహశిల్దా రును ప్రశ్నించినందుకే తనపై కక్ష్య సాధిస్తున్నారని పత్రిక ఆరోపణలు అవాస్తవమన్నారు. ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను అగౌర్వపరిచే విధంగా నేను మాట్లాడలేదన్నారు. శుక్రవారం రాజుకుంట గ్రామంలో ప్రభుత్వ ఆక్రమిత భూముల్లో మేము ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును అదేరోజున తొలగించి కాల్చివేసినట్లు ఆ గ్రామ విఆర్ఎ, విఆర్ఒలు ఇచ్చిన రాతపూర్వక వివరణ మేరకే సోమవారం పోలీసుస్టేషన్‌లో సదరు వ్యక్తిపై కేసు ఫిర్యాదు చేశామన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ ఒత్తిడులు లేవన్నారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ వారికి ఎవరి అనుమతి లేదన్నారు. సరిహద్దు ట్రెంచ్ సమస్యల పరిష్కారానికి ఫారెస్ట్, రెవెన్యూవారు ఉమ్మడిగా జాయింట్ సర్వే, రోవర్ సర్వేలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. పొలాలకు, ఇంటికి చెరువుల్లోని మట్టిని తరలించడానికి జెసిబి యంత్రాలు భూముల్లో పనిచేయాలని రెవెన్యూవారి అనుమతి తప్పనిసరి అని తహశిల్దారు శిరీషా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేషంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ



జమ్మలమడుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డితో కలిసి మైదుకూరు ఏడీఏ ఎం.క్రిష్ణమూర్తి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణాదారులు రైతులకు విక్రయించే మందులు నాణ్యతగా ఉండాలని, విక్రయించిన వాటికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో ట్రాఫిక్ స్టేషన్‌కు ప్రతిపాదనలు

## ఎస్‌పి గంగాధర్‌రావు

మదనపల్లెక్రైం, ఆగస్టు 16 ప్రభాతవార్త :



మదనపల్లెలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అన్నమయ్య జిల్లా ఎస్‌పి గంగాధర్ రావు తెలిపారు. బుధవారం ఎస్‌పి మదనపల్లె పోలీస్ సబ్‌డివిజన్‌లో ఆకస్మిక పర్యటనచేశారు. మొలకలచెరువు, ముదివేడు, మదనపల్లె తాలూకా పోలీస్‌స్టేషన్‌లను తనికీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇటీవల మదనపల్లె రూరల్ మండలం బోడిమల్లెదిన్నెలో జరిగిన టమోటా రైతు హత్యకు సంబంధించి ఆధారాలు లభించినట్లు నిందితులను త్వరలో అదుపులోకి తీసుకొంటామని తెలిపారు. సిబ్బంది నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. పెండింగ్‌కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు మహబూబ్‌బాషా, సత్యనారాయణ, మురళీక్రిష్ణ, శివాంజనేయులు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యాన్ని అవలంభించండి

## పంజం సుకుమార్‌రెడ్డి



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతి పరిధిలోని జిల్లాస్థాయి అధికారుల ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని రైతులకు అందుబాటులో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అనంతరాజుపేట ఇఇ. 2, 3, 4, 5 ప్రకృతి వ్యవసాయం ఎన్‌పిఎం షాపులను పంజం సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, నీటిసంఘం అధ్యక్షులు పంజం వేణుగోపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా, మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం రైతులందరూ పాటించేవిధంగా సూచనలు, సలహాలను అందజేశారు. అనంతరాజుపేట పంచాయతిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి 4 ఎన్‌పిఎం షాపుల ద్వారా ఈ కార్యక్రమాలను చేపడుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి మధు, నాగరాజ, సుబ్బలక్ష్మీ, కళ్యాణి, మధు, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట అర్బన్ ఎస్ఐ వెంకటేశ్వర్లుకు సిఐగా పదోన్నతి

రాజంపేట అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త



రాజంపేట అర్బన్ పోలీసుస్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న సిఐ వెంకటేశ్వర్లుగా సిఐగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కడప ఉమ్మడి జిల్లాల్లో పోరుమామిళ్ల, ప్రొద్దుటూరు టూటౌన్, రైల్వేకోడూరు, చిట్వేలి స్టేషన్లలో ఆయన ఎస్ఐగా పనిచేశారు. విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరు పోలీసువర్గాల్లో ఉంది. సిఐగా పోస్టింగ్ ఎక్కడికి ఇస్తారనేది తెలియాల్సి ఉంది.

# అనారోగ్యంతో మరణించిన హోంగార్డు కుటుంబానికి రూ.2.10లక్షలు సాయం

## – అండగా ఉంటామని భరోసా – జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

ఉమ్మడి జిల్లాలోని రాయచోటి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన హోంగార్డు కె.నాగమల్లారెడ్డి కుటుంబానికి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ రూ.2.10లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం స్థానిక జిల్లా పోలలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ చెక్కును మరణించిన కుటుంబ సభ్యులైన ఆయన కుమారులు పవనీశ్వర్, పవన్‌కుమార్‌రెడ్డి, కుమార్తె ప్రసన్న లక్ష్మీలకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ యోగ క్షేమాలు, వారి విద్య గురించి విచారించారు. బాగా చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీసు వితరణ నిధి నుంచి ఈ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్సై అప్పలనాయుడు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## రాయచోటి ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.యం.డి.రఫీ



రాయచోటి, ఆగస్టు 16, ప్రభాతవార్త:

ఇన్సూరెన్సు పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని రాయచోటి ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.యం.డి.రఫీ హెచ్చరించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని వివిధ ప్రాంతాలల్లో అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదేశాల మేరకు డీఎస్పీ మహబూబ్ బాషా సారథ్యంలో రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి ఉత్తర్వులు మేరకు రాయచోటి ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.యం.డి.రఫీ, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు కలిసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా తిరుగుతున్న సుమారు 30 ఆటోలను గుర్తించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంధర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.యం.డి.రఫీ ఆటో డ్రైవర్లుతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో చాలా వరకు ఆటోలు వల్ల ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ఇందులో ముఖ్యంగా ఆటోలకు ఇన్సూరెన్స్ పత్రాలు లేకపోవడంతో ఎంతో మంది రోడ్డు ప్రమాదాల బాధితులకు ఎట్టు వంటి లబ్ది(ఇన్సూరెన్స్) రాకపోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క వాహనదారుడు తప్పని సరిగా ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఇకమీదట ఎవరైనా తమ వాహానాలకు ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా వాహానాలను రోడ్ల పైకి తీసుకొస్తే జప్తు చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహానాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణమైతే డ్రైవర్ల పై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు జైలు కు పంపుతామని ఆయన హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు ఎక్కువ సౌండ్ వచ్చే హారన్లు, స్పీకర్లు, డక్కులు, ఆటోకు ఉన్న అద్దాలు కనిపించకుండా స్టిక్కర్లు అట్టించడం, ఆటోలు పై చెడుగా ప్రేరేపించే రాతలు రాయడం వంటివి చేయరాదని సూచించారు. అనంతరం ఆటో డ్రైవర్లు కు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జోసఫ్ ఉన్నారు.

# గర్భవతులు, బాలింతల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

## డిఎంహెచ్ఓ



సంబేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

గర్భవతుల బాలింతల ఆరోగ్య దృష్ట్యా వారికి అందుబాటులో ఉండి సూచనలు సలహాలు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఎఫ్ పి సి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లె పంచాయతీ కొండవాండ్ల పల్లె లో పర్యటించారు ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు పిల్లలకు పౌష్టికాహారం అందుతుందా లేదా అని తెలుసుకున్నారు అలాగే గర్భవతులు బాలింతల వివరాలను ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు వారికి పౌష్టిక ఆహారంతో పాటు సరైన సమయంలో వాడాల్సిన మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు అనంతరం డిఎంహెచ్వో కొండయ్య మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు పౌష్టికాహారమైన ఆహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండటంతో పాటు బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు వారుఆరోగ్య సిబ్బంది సూచించిన సలహాలును పాటించడం మంచిదన్నారు ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే సంబంధిత ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో సంబేపల్లి వైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ బలరాం రాజు హెల్త్ అసిస్టెంట్ రవి శంకర్ ఎం యల్ హెచ్పి సునీత 104 డీఈవో రాజు ఆశా వర్కర్లుతదితరులు పాల్గొన్నారు.

# ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో రాజకీయ పక్షాలు సహకరించాలి




రాజంపేట అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల జరుగుతున్న ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం విజయవంతం చేసేందుకు రాజకీయ పక్షాలు కూడా సహకరించాలని రాజంపేట అసెంబ్లీ ఎన్నికల అధికారి, ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి కోరారు. బుధవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఓటరు వెరిఫికేషన్‌పై రాజకీయ పక్షాలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్‌ఒలతో పాటు రాజకీయ పక్షాలు వారు ఏర్పాటు చేస్తున్న బిఎల్ఎలు కూడా వెంట ఉంటే బాగుంటుందన్నారు. ఓటరు జాబితాలో చేర్చేందుకైనా, తొలగింపుకైనా పక్కా సమాచారం ఉండాల్సిందే అన్నారు. ఓటరు తొలగింపులో కచ్చితత్వం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, టిడిపి నేత చెంగల్‌రాయుడు, జనసేన నేత ముఖరంచంద్, వైకాపా నేతలు ఉమామహేశ్వర్‌రెడ్డి, ఇతర రాజకీయ పక్షాల నేతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటిలో చోరీ

## 77 గ్రాముల బంగారం అపహరణ

నందలూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్‌పంచాయతి పరిధిలోని తోటపాలెం గాంధీనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న పాణ్యం సుభాషిని కుటుంబంతో కలిసి సోమవారం సుబ్రమణ్యంస్వామి దర్శనం కోసం తిరుత్తిని వెళ్లి తిరిగి మంగళవారం సాయంత్రం ఇంటికి రాగా అంతలోనే ఇంటిలోని 77 గ్రాముల బంగారాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు నందలూరు పోలిసుస్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని, దీనిపై రాజంపేట డిఎస్‌పి, రూరల్ సిఐ, నందలూరు ఎస్ఐలు డాగ్‌సా క్వాడ్ క్లూస్‌టీంతో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి ముద్దాయి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాలని ఎస్ఐ అబ్దుల్ జహీర్ తెలిపారు.

# ఖరీఫ్ సీజన్‌కు పంట నమోదు

దువ్వూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులు తమ భరోసా రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి ఖరీఫ్ సీజన్‌కు పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. పంట నమోదుకు ఆధార్, వన్-బి జిరాక్స్ సెల్ నంబరుతో ఆర్‌బీకేలో ఉన్న గ్రామ వ్యవసాయాధికారిని కలవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి, ఉల్లి, వేరుశనగ, మొక్కజొన్న, పసుపు వంటి పంటలు సాగు చేసిన రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు.

# నవాబుపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ



జమ్మలమడుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

మైలవరం మండలం నవాబుపేట గ్రామంలో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. మొదటగా సంజీవరాయుడు దేవాలయం, రాములగుడి, పెద్దమ్మ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి తెదేపా జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ అపద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. అభివృద్ధిని వదిలేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారు. పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు అన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అంతేకాకుండా రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, రాయల్ కిరణ్, సుధాకర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చంద్రమోహన్, రామలింగారెడ్డి, రాజమునిరెడ్డి, హరీష్, మునిరెడ్డి, రమణారెడ్డి, వెంకట మునిరెడ్డి, గంగాదర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి, గోవింద్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, కేశవరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, చంటి, సుదర్శన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, రవికుమార్, సంజీవరాయుడు, శేఖర్, నరసింహులు, గురుశేఖర్, నాగభూషణం, రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలి

## మండల వైద్యాధికారిని సృజన



నందలూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నందలూరు-1 సచివాలయం నందు సాధారణ ఇమ్యునైజేషన్ స్పెషల్‌ను సందర్శించిన మండల వైద్యాధికారిని డాక్టర్ సృజన మాట్లడుతూ వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా ముఖ్యంగా ఒక సంవత్సరంలోపు పిల్లలకు వేయించాలని చెప్పారు. వ్యాధి నిరోధక టీకాలు వేయడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ఫీల్డ్ సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్థులకు రోగనిరోధక టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకట్‌నారాయణ, ఎంఎల్‌హెచ్‌పి ఆరిఫ్ బాబు, ఎంపిహెచ్‌పి లక్ష్మయ్య, ఏఎన్ఎం శాంతకుమారి, అంజనమ్మ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ పట్టణ పీహెచ్‌సీని తనిఖీ

## డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్



పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్తః

మండలంలోని తలపుల పీహెచ్‌సీ పరిధిలోని వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని అన్నమయ్యజిల్లా డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. అనంతరం రికార్డులను, టీకాల నమోదులను పరిశీలించారు. సబ్ సెంటర్లను సందర్శించి ఆన్‌లైన్‌లో వ్యాక్సిన్ నమోదు శాతాన్ని ఏఎన్ఎమ్‌లను అడిగి తెలుసుకున్నారు. వందశాతం వ్యాక్సిన్ రికార్డులను తనిఖీచేసి తగిన సూచనలుసలహాలు చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు కుసుమ, రవి, గిరిధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# యువకునిపై కేసు నమోదు

కాశినాయన, ఆగస్టు 16ప్రభాతవార్త:

మండలంలోని ఆకులనారాయణపల్లె గ్రామానికి చెందిన మాచవరం చెన్నారెడ్డి అదే గ్రామానికి చెందిన కావేరి అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకోలేదని కావేరి ఫిర్యాదు చేసిందని ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# క్రమశిక్షణకు, ఆరోగ్యానికి వ్యాయామ విద్యే సరియైనది

## వైవీయూ వైస్‌చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:

స్థానిక లింగాపురంలోని రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వ్యాయను విద్య శిక్షణ పొందుతున్న విద్యార్థుల మధ్య ప్రాజెక్ట్ స్పోర్ట్స్ మీట్ ను యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సుద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో న్యాయామ ఉపాద్యాయులు విద్యార్థులకు మంచి క్రమశిక్షణ, క్రీడలు, యోగ, ఆరోగ్య పద్దతులు బాగా నేర్పించడంతో నేటి యువతకు క్రీడల పట్లమంచి అభిరుచి కనపడుతుందని అన్నారు. అనంతరం, కాలేజ్ ప్రిన్సిపాల్ డా? ఎస్. రవిశంకర్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ స్పోర్ట్స్ వలన వ్యాయాను శాస్త్రం పొందుతున్న విద్యార్థులకు పరిపూర్ణమైన క్రీడల నిర్వహణ భాద్యతలు నేర్చుకుంటారని అన్నారు. అనంతరం ప్రాజెక్ట్ స్పోర్ట్స్ మీట్ డైరెక్టర్ పి. మధుసూదన బాబు మాట్లాడుతూ విద్యార్థులే క్రీడాకారులు, విద్యార్థులే న్యాయ నిర్ణేతలుగా వుంటూ క్షేత్ర స్థాయిలో క్రీడా నిర్వహణపై పట్టు సాధిస్తారని అన్నారు. విద్యార్థులు కవాతు, క్రీడాపోటీలు అందరిని ఆకర్షించాయి.. ముందుగా ప్రారంభమైన 100 మీటర్ల పరుగు పందెంలో విజేతలుగా రాం నాయక్ (పురుషులు) మనిషా (స్త్రీలు) కు మఖ్య అతిథి వైస్ చాన్సలర్ ఆచార్య చింత సుధాకర్ అందజేసి అభినందించారు.

# తహశీల్దారును సన్మానించిన మాలమహానాడు ఐక్యవేదిక



పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్తః

77 వ స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ సేవలు అందించిన తహశీల్దారు ధనుంజయలను మంత్రివర్యులు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ కాకాని గోవర్ధన్‌రెడ్డి, గిరీషా గారిచేతులు మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా మాలమహానాడు ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహశీల్దారు ధనుంజయలను శాలువతో సత్కరించి కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మాలమహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ మాట్లాడుతూ తహశీల్దారు పనితనాన్ని సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు ఇవ్వడం శుభపరిణామని ఇంకా ఎన్నో అవార్డులు పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలియుగ దేవుని ఆశీసు స్లు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా మాలమహానాడు ఐక్యవేదిక కోరుచున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు ఐక్యవేదిక నాయకులు నారాయణ, రామానుజులు, మహేష్, వెంకటరమణ, రమేష్, పురుషోత్తం, రమేష్, చంద్రయ్య, రెడ్డెప్ప, జాండ్ల, నారాయణ, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# పాతిమా బాలికల పాఠశాల విద్యార్థినిలకు స్వర్ణ పతకాలు



పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 16ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని అవర్ లేడి ఆఫ్ ఫాతిమా బాలికల పాఠశాలలో చదువుతున్న నాగదీపిక, ధనిషా అనే ఇద్దరు విద్యార్థినిలు టైక్వాండో కరాటే పోటీలలో స్వర్ణ పతకాలు సాధించారు. జమ్మలమడుగు టేక్ వాండో క్లబ్, వైఎస్సార్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్య ంలో ఈనెల 13వ తేదీ నిర్వహించిన ఫిఫ్త్ వైఎస్సార్ జిల్లా సబ్ జూనియర్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న నిర్వహించి ఫిఫ్త్ వైఎస్సార్ జిల్లా సబ్ జూనియర్ టైక్వాండో చాంపియ న్‌షిప్-2023 కాంపిటిషన్‌లో క్యాడెట్ బాలికల అండర్-51 విభాగంలో వీరు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదూరి ఆరోగ్యరాణి, ఉపాధ్యాయులు సిస్టర్ విజయరాణి, సిస్టర్ జస్సింత, జాని, సరళ, జయశీల, కావేరి, అనిత

# అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా

కడప, ఆగస్టు 16 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా..27/2 వ డివిజన్ గౌస్ నగర్ సచివాలయం-2 లోని గౌస్ నగర్ వద్ద గల పలు ప్రాంతాలలో పర్యటన. స్థానిక 27/2 వ డివిజన్ గౌస్ నగర్ లో పలు ప్రాంతాలను సందర్శించారు. బుధవారం స్థానిక 27/2 డివిజన్ కార్పొరేటర్ ఎస్. ఆరీఫ్, ( షేక్ జహీర్, ఇంఛార్జి) ఆధ్వర్యంలో గౌస్ నగర్ సచివాలయం-32 పరిధిలోని గౌస్ నగర్ ప్రాంతంలోని అమీర్ హాల్ నుండి పలు వీధులు, ప్రాంతాలలో లిగడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత అమీర్ హాల్ వీధి వద్ద నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. అలాగే 27/2 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఎస్. ఆరీఫ్, ( షేక్ జహీర్, ఇంఛార్జి) లను లిగడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం పూలమాలలు వేసి, బాణసంచాతో స్వాగతం పలికి ఘనంగా నిర్వహించినందులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అభినందించారు. 101 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి కి అభిమానులు,నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని ఆనందం వ్యక్తం చేసిన లబ్దిదారులు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ ఎస్. ఆరీఫ్, ( షేక్ జహీర్, ఇంఛార్జి) మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఇబ్రహీమ్ మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, హజరత్ పీరాన్ మున్నా, రహీం, జయ చంద్రా రెడ్డి, అహ్మద్, అరీఫుల్లా, సిహెచ్ సునీల్ కుమార్, మున్సిపల్ డి ఈ కరీముల్లా, నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.